క్లుప్తంగా

ట్రాన్స్‌కో అధికారుల పొలంబాట



పొలంబాటలో మాట్లాడుతున్న అధికారులు

శంకరపట్నం: మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో ట్రాన్స్‌కో అధికారులు పొలంబాట నిర్వహించారు. విద్యుత్ లూజ్‌లైన్లు, సబ్ స్టేషన్, ట్రాన్స్‌ఫార్మర్, తదితర సమస్యలపై ఏఈ రఘు రైతులకు అవగాహన కల్పించారు. లైన్‌మెన్ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

రైతు నేస్తం అవార్డు



అవార్డు అందుకుంటున్న రాజ్యలక్ష్మి

జమ్మికుంట: పట్టణానికి చెందిన పుల్లూరి రాజ్యలక్ష్మి మిద్దె తోటల పెంపకంపై గుంటూరు సమీపంలో కొర్నపాడు వద్ద రైతు నేస్తం ఫౌండేషన్ కార్యాలయం ఆవరణలో రైతు నేస్తం అవార్డు అందుకున్నారు. రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత యాడ్లపల్లి వెంకటేశ్వర్, అతిథులుగా ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారాక తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.

యాసంగికి సాగునీరు విడుదల చేయాలి



మాట్లాడుతున్న గీట్ల ముకుందరెడ్డి

హుజూరాబాద్: యాసంగి సాగుకు ఎల్‌ఎండీ కెనాల్ నుంచి నీటిని విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గిట్ల ముకుందరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో పార్టీ మండల కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడారు. యాసంగి వరినాట్లు వేసుకోవడానికి నీటికొరతతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పట్టణ కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులైన పేదలకు కేటాయించాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంపై దృష్టిసారించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేతో కాలం వెళ్లదీసే కార్యక్రమం చేపడుతుందని, సర్వేలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నియోజకవర్గ సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటం, ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొప్పుల శంకర్, కదిరే రమేశ్, కొంకట చంద్రయ్య, రాచపల్లి సారయ్య, దొడ్డ రత్నాకర్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడి భగ్నం

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్‌లో ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలని అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు చేపట్టిన కలెక్టరేట్ ముట్టడిని కేశవపట్నం పోలీసులు అడ్డుకున్నారు. గతంలో సర్వేనంబర్ 703, 378లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించారు. మిగిలిన భూమి ఆక్రమణకు గురైందని, ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అర్హులకు పంపిణీ చేయాలని అంబేడ్కర్ యువజన సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు మోరె గణేశ్ ఇటీవల రిలే నిరాహార దీక్ష చేపట్టారు. సోమవారం గ్రామం నుంచి ర్యాలీగా కలెక్టరేట్ ముట్టడికి వెళ్తారనే సమాచారంతో తెల్లవారుజామున పోలీసులు అరెస్ట్ చేశారు. అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సతీశ్, మాజీ సర్పంచ్ భద్రయ్య, సంఘం నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు అందించాలని నాయకులు డిమాండ్ చేశారు.

విద్యార్థులు ఇబ్బందిపడొద్దు



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో రామయ్య

గన్నేరువరం: తిమ్మాపూర్ మండలంలోని గన్నేరువరం కేజీబీవీని సోమవారం మండల విద్యాధికారి రామయ్య తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెనూ అమలు చేయాలని, ఉపాధ్యాయులు సమ్మెలో పాల్గొంటున్నారని, విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాలని, పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



చిగురుమామిడి: గాగిరెడ్డిపల్లిలో రైతుదినోత్సవం



రామడుగు: సంబురాలు చేసుకుంటున్న రైతులు



రైతులు బహూకరించిన నాగలితో ప్రణవ్

హుజూరాబాద్: రుణమాఫీ, రూ.500 బోనస్ సంచలనాత్మకమని, సంక్రాంతి తర్వాత రైతుభరోసాతో సంబురాలు అంబరాన్నంటుతాయని కాంగ్రెస్ రైతు పక్షపాతి, ప్రజా ప్రభుత్వమని పార్టీ హుజూరాబాద్ నియోజవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి రైతు దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. రైతులు నాగలి బహుకరించగా వ్యవసాయంలోనే సాయం ఉందని అలాంటి రైతుకు జాతీయ రైతుదినోత్సవ శుభాకంక్షలు తెలిపారు. ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా రైతు భరోసాతో పక్కగా అమలు చేస్తామన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాసటగా నిలుస్తుందన్నారు.

రామడుగు: మండలంలోని వెలిచాలలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రైతులు సంబరాలు జరుపుకున్నారు. అన్నదాత రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేశారు. మాజీ సర్పంచులు రవీందర్‌రావు, ఎల్లయ్య, రైతు నాయకులు కనకయ్య, రాజేందర్, లక్ష్మీపతి, రమణ, పర్శారాములు, మహేష్, నరసింహారాజు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని గాగిరెడ్డిపల్లిలో జేఎఫ్‌ఆర్మ్ సర్వీసెస్ సౌజన్యంతో మహిళా రైతులు రైతు దినోత్సవంలో పాల్గొన్నారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గాగిరెడ్డిపల్లి రైతు సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్, జేఎఫ్ఏఆర్ఎం సర్వీసెస్ ప్రతినిధులు దీక్షిత్, రాజు, రైతులు శ్రీనివాస్‌రెడ్డి, రమణారెడ్డి, స్వరూప, అంజవ్వ, శ్రీలత, రజిత, మధుగౌడ్, ఎల్లారెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు. బొమ్మనపల్లి విజ్డమ్ హైస్కూల్‌లో రైతు దినోత్సవం నిర్వహించారు.

చొప్పదండి: రైతుల విలువ వెలకట్టలేనిదని ఏడీఏ ప్రియదర్శిని, ఏఆర్ఎస్ సైంటిస్టు మంజులత అన్నారు. పట్టణంలోని రైతు వేదికలో కర్షక ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. ఏవో వంశీకృష్ణ, ఎఫ్‌పీవో చైర్మన్ ఎవన్ రెడ్డి, వైస్ చైర్మన్ హన్మంతరెడ్డి, శ్రీనివాస్, నర్సింహరెడ్డి, ఎల్లయ్య, శ్రీనివాస్, కడారి గంగరాజు, తాళ్లపల్లి మల్లేశం, జవహర్, పెద్ద స్వామి పాల్గొన్నారు.

హుజూరాబాద్: రైతులు నారుమడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ విస్తరణాధికారి పొద్దుటూరి సతీశ్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని సిర్సపల్లి గ్రామశివారులోని అంబాల ప్రభాకర్ వ్యవసాయ క్షేత్రంలో రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా ఆకులు పసుపు రంగులోకి మారుతున్నాయని చలి కారణంగా రాత్రివేళ నీరు తీసేసి ఉదయం నీరు పెట్టాలన్నారు. వెంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తునికి రవి, రైతులు,తదితరులు ఉన్నారు.

క్రీడా వార్తలు

సీఎం కప్ పోటీల్లో బంగారు పతకం

గంగాధర: సీఎం కప్ పోటీల్లో మండలంలోని మధురానగర్ సురభి కాన్వెంట్ హైస్కూల్ విద్యార్థిని బంగారు పతకం సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ చిప్ప వీరేశం తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన హ్యాండ్‌బాల్ క్రీడా పోటీల్లో పాఠశాలకు చెందిన దీప్తి ప్రతిభ కనబరిచి పతకం సాధించింది. విద్యార్థినికి సోమవారం పతకంతో పాటు ప్రశంసా పత్రం అందించి అభినందించారు. రాష్ట్రస్థాయి ఆర్ట్ కాంపిటేటీవ్ పోటీల్లో బహుమతులు సాధించిన వివేకానంద విద్యాలయం విద్యార్థులకు సోమవారం తల్లిదండ్రుల సమక్షంలో బహుమతలు అందజేశారు. ఆగస్టులో మండల కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన 54 మంది విద్యార్థులు బంగారు, వెండి, కాంస్య పతకాలతో పాటు రాష్ట్ర స్థాయిలో శాన్వి రెండో బహుమతి, శివదీక్షిత నాల్గో బహుమతి సాధించారని తెలిపారు. బహుమతుల పంపిణీ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో చదువుతూ ఆటల్లో రాణించాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్కూల్ డైరెక్టర్ అనంతరెడ్డి, నర్సింగారావు, ఉషారాణి, రామానుజాచారి, టీచర్లు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో గోల్డ్ మెడల్

రామడుగు: మండలంలోని వెలిచాల శ్రీసరస్వతి పాఠశాల విద్యార్థి దైవాల ప్రణీశ్ కొత్తపల్లిలో జరిగిన హ్యాండ్‌బాల్ పోటీల్లో జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. ప్రణీశ్ రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో పాల్గొంటారని ఉప్పుల శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వేంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్ విద్యార్థిని అభినందించారు.

తైక్వాండో పోటీలకు ఎంపిక

గోపాల్‌రావుపేట శ్రీప్రగతి స్కూల్ ఏడో తరగతి విద్యార్థి కె.విష్ణువర్ధన్ సబ్ జూనియర్ అండర్– 35 కేజీల విభాగంలో సీఎం కప్ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ తెలిపారు. పోటీలకు ఎంపికైన విద్యార్థిని రాధాకృష్ణ, ప్రిన్సిపాల్ మునీందర్‌రెడ్డి, కోచ్ సంతోష్ అభినందించారు.

కరాటేలో 'శ్రీచైతన్య'విద్యార్థుల సత్తా



విద్యార్థులను సన్మానిస్తున్న ప్రిన్సిపల్ రవీందర్‌రెడ్డి

తిమ్మాపూర్: మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో ఈ నెల 8 నుంచి 15 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆల్‌స్టైల్స్ కుంగ్‌ఫూ, జాతీయస్థాయి కరాటే పోటీల్లో మండల కేంద్రంలోని శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చాటారు. 21 మంది విద్యార్థులు పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించడంతోపాటు ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి సోమవారం అభినందించారు. కుంగ్‌ఫూ, జూడో, ఉష్ మార్షల్ ఆర్ట్స్‌లో పిల్లలకు పాఠశాలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, మార్షల్ ఆర్ట్స్‌లో మెడల్స్ సాధిస్తున్నారని పేర్కొన్నారు. పాఠశాల ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, విజయలక్ష్మి, డీన్ కృష్ణ, ఇన్‌చార్జీలు మమత, కృష్ణవేణి, ఏవో జ్యోతి రెడ్డి, కరాటే మాస్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నియామకం

హుజూరాబాద్:



శ్రీనివాస్‌గౌడ్

హుజూరాబాద్ కోర్టు అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా శంకరపట్నంకు చెందిన న్యాయవాది గుర్రం శ్రీనివాస్‌గౌడ్‌ను నియమిస్తూ ప్రభుత్వ లీగల్ అఫెయిర్స్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీచేశారు. కలెక్టర్ పమేలా సత్పతి నియామక ఉత్తర్వులు అందించారు. పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారని ఉత్తర్వులో తెలిపారు. గతంలో రెండు పర్యాయాలు ఏజీపీగా పనిచేశారు. నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్‌బాబు, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్‌కు శ్రీనివాస్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. నియామకం పట్ల హుజూరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌస్కుల శ్రీనివాస్, న్యాయవాదులు గౌరు సమ్మిరెడ్డి, టి.సాయన్న, ముక్కెర రాజు, జి.లక్ష్మణమూర్తి, పి.శ్రీధర్‌బాబు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

బీజేపీ బూత్ అధ్యక్షులుగా....

శంకరపట్నం: మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ బూత్ అధ్యక్షులను నియమించినట్లు జిల్లా అధికార ప్రతినిధి సమ్మిరెడ్డి తెలిపారు. కేశవపట్నం, మొలంగూర్, ఏరడపల్లి, అంబాల్‌పూర్, చెర్లపల్లి బూత్ అధ్యక్షులుగా మరాటి వెంకటేశ్వర్లు, అనిల్, నగేశ్, వీరాస్వామి, శ్రీనివాస్, నాగయ్య, స్వామి, సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు అనిల్, కొంరయ్య, నరేందర్, అశోక్, రాజు పాల్గొన్నారు.

వాటర్ ప్యూరీఫయర్ బహూకరణ



ప్యూరీఫయర్‌ను ప్రారంభిస్తున్న తిరుపతిరెడ్డి

చిగురుమామిడి: మండలంలోని చిన్నముల్కనూర్ ఆదర్శ పాఠశాలకు వాషింగ్‌టన్, తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రూ.లక్ష విలువ గల వాటర్ ప్యూరీ ఫయర్‌ను బహూకరించారు. ఎన్ఆర్ఐ పన్యాల నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు ఎంఈవో పావని సమక్షంలో అందజేయగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ హర్షిత్‌కౌర్, వాషింగ్‌టన్ అసోసియేషన్ ప్రతినిధి రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాంబారి బాబు, పూదరి వేణుగోపాల్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

జమ్మికుంట: పట్టణంలో ఎలాంటి అనుమతి లేకుండా ఓ న్యూరో హాస్పిటల్ నిర్వహిస్తున్నారని కలెక్టర్‌కు బీఆర్ఎస్‌వీ సంఘం నాయకుడు కాసర్ల ప్రవీణ్‌కుమార్ సోమవారం ప్రజా వాణిలో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా గతంలో హాస్పిటల్‌ను మూసివేశారని, ఇతర పేరుతో మళ్లీ నిర్వహిస్తున్నారని, జిల్లా వైద్య అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. అనుమతిలేని హాస్పిటల్‌ను మూసివేసి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

విద్యా, వైజ్ఞానిక సదస్సు విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చొప్పదండి: నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే టీఎస్ యూటీఎఫ్ విద్యా, వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు, విద్యారంగ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముల్కల కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండలంలో ఉపాధ్యాయ సంఘం నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాగంపేట స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం. శ్రీనివాస్ రావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎల్లయ్య, భవిత, టీచర్లు పాల్గొన్నారు.

రాకేశ్ మరణం తీరని లోటు

వీణవంక: డీఎస్‌పీ నాయకుడు గురుకుంట్ల రాకేశ్ సేవలు మరువలేమని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారాదన్ మహారాజ్ అన్నారు. మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాకేశ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారం ఆయన సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విశారాదన్ మహారాజ్ మాట్లాడుతూ.. రాకేశ్ అకాల మరణం కుటుంబానికే కాకుండా పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. అన్నివిధాలా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేశ్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

వైభవంగా విగ్రహాల ఊరేగింపు



విగ్రహాల ఊరేగింపులో భక్తులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేటలో పురాతన దేవాలయం స్థానంలో నూతనంగా నిర్మించిన శ్రీహనుమాన్ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా సోమవారం సాయంత్రం విగ్రహాల శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయ్యప్ప దేవాలయం నుంచి శ్రీ హనుమాన్ దేవాలయం వరకు భారీగా భక్తులు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి పరామర్శ

రామడుగు: రామడుగు మండలంలోని గుండి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు పొన్నం శ్రీనివాస్‌గౌడ్ గుండె పోటుకు గురై ఇటీవల మృతి చెందడడంతో వారి కుటుంబాన్ని సోమవారం రాత్రి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేకల ప్రభాకర్‌యాదవ్, ఒంటెల కరుణాకర్‌రెడ్డి, బండ రమణారెడ్డి, నరేష్‌లతో పాటుగా స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

మానకొండూరు: మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన బి.రాజాప్రతాప్ జ్ఞాపకార్థం, లండన్‌లో ఉద్యోగం చేస్తున్న తన కుమార్తె అపర్ణ సోమవారం మానకొండూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి హెచ్‌ఎం డి. శ్రీనివాస్‌కు రూ.21,252 సోదరుడు లెనిన్ అందించారు. హెచ్‌ఎం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

చర్యలు తీసుకోవాలి

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు ఎంప్లాయీస్ కాలనీలో కందికట్ల సంధ్య పేరుతో ఇల్లు అక్రమ నిర్మాణం చేస్తున్నారని, నిబంధనలు పాటించడం లేదని రైతు సంఘం జిల్లా కమిటీసభ్యుడు చెల్పూర రాము సోమవారం ప్రజా వాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సాధారణ గృహ నిర్మాణం అనుమతులు తీసుకొని టౌన్ ప్లానింగ్ నిబంధనలు పాటించకుండా మున్సిపల్‌కు ఆదాయాన్ని ఎగవేస్తున్నరని, వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఒకరికి తీవ్రగాయాలు

జమ్మికుంట: కారు అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. మండలంలోని తనుగుల గ్రామ శివారులో జమ్మికుంటకు వస్తున్న కారు అదుపుతప్పి ప్రమాదానికి గురై బోల్తా పడింది. పట్టణానికి చెందిన డ్రైవర్ దివాకర్ తలకు తీవ్ర గాయాలు కాగా వెంటనే చికిత్స నిమిత్తం హనుమకొండకు తరలించామన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

జమ్మికుంట: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి సోమవారం తెలిపారు. పట్టణంలోని కోరపల్లి రోడ్డులో మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన రాసపల్లి వంశీకుమార్, గరిగంటి అశోక్ ఇసుకు తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు.

పీవీ సేవలు మరువలేనివి

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో సోమవారం పీవీ నరసింహారావు వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటం, విగ్రహాలకు పూలమాలలతో నివాళి అర్పించారు. పీవీ క్లిష్ట పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి, వినూత్న మార్పులు తీసుకొచ్చి ఇతర దేశాలతో పోటీ పడేలా చేశారని పలువురు పేర్కొన్నారు. బహుభాషా కోవిదుడుగా, కార్యకర్త స్థాయి నుంచి ప్రధాని వరకు పనిచేసి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని కొనాయాడారు. హుజూరాబాద్‌ను పీవీ జిల్లాగా ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు.



హుజూరాబాద్‌లో పీవీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు



గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్ దళితకాలనీలో డ్రైనేజీతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. మురుగునీటి నిల్వతో దుర్వాసన వస్తోంది. ఓ బోరుబావి చుట్టూ మురుగునీరు నిలుస్తుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమస్య పరిష్కరిచంకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సమస్యకు పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు. కాగా బోరుబావి పరిశీలించామని, పైఅధికారుల దృష్టికి తీసుకెళ్తామని గ్రామ కార్యదర్శి రాజేశ్ తెలిపారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీడీవో,గన్నేరువరం, సెల్ నంబర్: 8686077383

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227



హుజూరాబాద్: దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు



కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

చొప్పదండి: పట్టణంలోని పలు పాఠశాలల్లో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల ప్రత్యేక వేషధారణ ఆకట్టుకుంది. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.

తిమ్మాపూర్: ఏసు బోధనలు ఆచరించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్ఎండీ కాలనీలోని అరుంధతి ఫంక్షన్ హాల్‌లో సోమవారం రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి ముందస్తు క్రిస్మస్ వేడుకలు అధికారికంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. క్రైస్తవులు క్రిస్మస్‌ను ఆనందోత్సహాల మధ్య ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్, శంకరపట్నం తహసీల్దార్ భాస్కర్, ఇల్లంతకుంట తహసీల్దార్ ఫారూఖ్, గన్నేరువరం తహసీల్దార్ నరేందర్, మానకొండూర్ డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, ఆర్ఐ సతీష్, పాస్టర్లు సామ్యేల్, ఇషాక్, రాజిరెడ్డి,జాన్, కుమార్ పాల్గొన్నారు.

హుజూరాబాద్: క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయాలని తహసీల్దార్ కనుకయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం కార్యాలయంలో మాట్లాడారు.



శాంతాక్లాజా వేషధారణలో చిన్నారులు

హుజూరాబాద్ పట్టణంలోని సాయిరూప గార్డెన్‌లో మంగళవారం మధ్యాహ్నం క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నామని తెలిపారు. క్రిస్టియన్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దుప్పట్లు పంపిణీ

క్రిస్మస్ పురస్కరించుకొని మండలంలోని రంగాపూర్ గ్రామంలో సర్దార్ రవీందర్‌సింగ్ సహకారంతో సోమవారం శాతవాహన జాక్ వ్యవస్థాపక చైర్మన్ చెన్నమల్ల చైతన్య నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. రవీందర్‌సింగ్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడుతూ, ఎన్నో సేవా కార్యక్రమాలు, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చేయూతనందిస్తున్నారని కొనియాడారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీజేవీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ బండ అశోక్, మాజీ వైస్ ఎంపీపీ బండి రమేశ్, కొరగాని సునీల్‌బాబు, పాస్టర్ రాజు పాల్గొన్నారు.



శంకరపట్నం: సన్మానిస్తున్న హెచ్‌ఎం నీరజ



హుజూరాబాద్: టీచర్లను సన్మానిస్తున్న విద్యార్థులు

ఉపాధ్యాయులకు సన్మానం

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత టీచర్లను హెచ్‌ఎం నీరజ సన్మానించారు. విద్యార్థులు తయారు చేసిన మ్యాథ్స్ ఎగ్జిబిట్స్ పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మీ, లక్ష్మి, శ్రీనివాస్‌రాజ్ దేశ్‌ముఖ్ పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని మోడల్ స్కూల్, రుద్రారం జిల్లా పరిషత్ పాఠశాలలో గణితశాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్, హెచ్‌ఎం రంగనాథశర్మ, టీచర్లు శ్రీనివాస్, శిరీషా, అశోక్, నాగేందర్, అవధూత శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

హుజూరాబాద్ : పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులకు సోమవారం వీడ్కోలు పలికారు. ఉపాధ్యాయవృత్తికి , ఇతర వృత్తులకు చాలా వ్యత్యాసం ఉంటుందని, పిల్లల పట్ల ప్రేమ, బాధ్యతతో వ్యవహరించిన ఉపాధ్యాయులకు సరైన గుర్తింపు ఉంటుందని పలువురు వక్తలు అన్నారు. బదిలీపై వెళ్తున్న సాధుల విజయలత, తిరుపతి,రాజేందర్‌ను శాలువాలతో సత్కరించారు. హెచ్‌ఎం బి. కవిత, స్వర్ణలత, తిరుమల, శోభారాణి, అమ్మ పాఠశాల చైర్ పర్సన్ స్వప్న, ఏఎంసీ మాజీ చైర్మన్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

హుజూరాబాద్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం గణితశాస్త్రం ప్రాముఖ్యతపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. గణిత మేధావి శ్రీనివాసరామానుజన్‌కి నివాళి అర్పించారు. మ్యాథ్స్ లెక్చరర్ డాక్టర్ మంగ నిజజీవితంలో గణితం పాత్ర, వివిధ అంశాలను వివరించారు. వైస్ ప్రిన్సిపల్ మల్లారెడ్డి, అకాడమిక్ సమన్వయకర్త లింగారెడ్డి, ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ రేణుక, అధ్యాపకులు ఓదెలు, సుమలత, పల్లవి, శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.



డిగ్రీ కళాశాలలో అధ్యాపకుల నివాళి



రామడుగు: రుద్రారంలో గణిత ప్రదర్శన



రామడుగు: మోడల్ స్కూల్‌లో నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్, టీచర్లు